# మెడలో గడ్డ, ఉబ్బిన గ్రంథులు: ముక్క పరీక్ష ఎప్పుడు చేయించాలి?

## Neck lumps and swollen glands: when to get a biopsy (Hodgkin lymphoma)

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **ఇలాంటి గ్రంథులు ఉంటే వైద్యులను కలవండి — ముక్క పరీక్ష అవసరం కావచ్చు** | **See a doctor if you have glands like these: you may need a biopsy** |
| నాలుగు వారాలు దాటినా తగ్గని, లేదా పెరుగుతూ ఉన్న గ్రంథి | A gland that has not gone down after four weeks, or keeps growing |
| సుమారు రెండు సెంటీమీటర్ల కంటే పెద్దగా, గట్టిగా, రబ్బరులా ఉండి నొప్పి లేని గ్రంథి | A gland larger than about 2 cm that is firm, rubbery and painless |
| మెడ ఎముక (కాలర్ ఎముక) పైన ఉన్న గ్రంథి — పరిమాణం ఎంతైనా | A gland just above the collarbone, whatever its size |
| మెడతో పాటు చంకలో లేదా గజ్జల్లో కూడా ఉబ్బిన గ్రంథులు | Swollen glands in the armpit or groin as well as the neck |
| ఛాతీ ఎక్స్-రేలో ఛాతీ మధ్యలో గడ్డ కనిపించడం | A mass in the middle of the chest on a chest X-ray |

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **గ్రంథులతో పాటు ఇవి కూడా ఉంటే తొందరగా చూపించుకోండి** | **Get checked soon if the glands come with any of these** |
| కారణం తెలియని జ్వరం, తడిసిపోయేంత రాత్రి చెమటలు | Fever without a clear cause, or drenching night sweats |
| ఆరు నెలల్లో శరీర బరువులో పదో వంతు కంటే ఎక్కువ తగ్గడం | Losing more than a tenth of your body weight in six months |
| ఒళ్లంతా తగ్గకుండా ఉండే దురద | Itching all over the body that does not go away |
| మద్యం తాగిన కొద్ది నిమిషాలకే గ్రంథుల దగ్గర నొప్పి — అరుదు, కానీ ముఖ్యమైన సంకేతం | Pain in the glands within minutes of drinking alcohol: rare, but an important clue |
| దగ్గు, ఆయాసం, ఛాతీలో బరువుగా అనిపించడం | Cough, breathlessness or a heavy feeling in the chest |

| ## క్షయ మందులు మొదలుపెట్టే ముందు | ## Before starting TB tablets |
|---|---|
| క్షయ, హాడ్జికిన్ లింఫోమా రెండూ నొప్పి లేని మెడ గ్రంథులు, జ్వరం, చెమటలు, బరువు తగ్గడం తేగలవు. | TB and Hodgkin lymphoma can both cause painless neck glands, fever, sweats and weight loss. |
| ముక్క పరీక్ష లేకుండా క్షయ మందులు మొదలుపెడితే లింఫోమా నిర్ధారణ నెలల తరబడి ఆలస్యం కావచ్చు. | Starting TB tablets without a biopsy can delay the diagnosis of lymphoma by months. |
| సన్నని సూదితో చేసే పరీక్ష ఒక్కటే సరిపోదు; గ్రంథిని పూర్తిగా తీసి పరీక్షించడం మేలు. | A thin-needle test alone is not enough; removing the whole gland for testing is better. |
| క్షయ మందులు వేసుకుంటున్నా గ్రంథి పెరుగుతుంటే, వెంటనే మళ్లీ వైద్యులను కలవండి. | If a gland keeps growing while you take TB tablets, see the doctor again at once. |

| ## గుర్తుంచుకోండి | ## Remember |
|---|---|
| చాలా వరకు ఉబ్బిన గ్రంథులు ఇన్‌ఫెక్షన్ల వల్ల వచ్చి వాటంతటఅవే తగ్గిపోతాయి. | Most swollen glands are caused by infections and go down on their own. |
| హాడ్జికిన్ లింఫోమా ఎక్కువగా పదిహేను నుంచి ముప్పై ఐదేళ్ల వయసువారికి, అరవై దాటినవారికి వస్తుంది; పిల్లలకూ రావచ్చు. | Hodgkin lymphoma most often affects people aged 15 to 35 and people over 60; children can get it too. |
| ఇది అంటువ్యాధి కాదు; ఒకరి నుంచి మరొకరికి సోకదు. | It is not contagious and does not pass from one person to another. |
| సరైన చికిత్సతో చాలామందికి పూర్తిగా నయమవుతుంది — జబ్బు ముదిరిన దశలో ఉన్నా సరే. | With the right treatment most people are cured, even when the disease is at an advanced stage. |

**సారాంశం:** నాలుగు వారాలు దాటినా తగ్గని, పెరుగుతున్న, లేదా కాలర్ ఎముక పైన ఉన్న నొప్పి లేని గ్రంథికి ముక్క పరీక్ష అవసరం కావచ్చు. జ్వరం, రాత్రి చెమటలు, బరువు తగ్గడం, ఒళ్లంతా దురద ఉంటే తొందరగా చూపించుకోండి. ముక్క పరీక్ష లేకుండా క్షయ మందులు మొదలుపెట్టకండి. హాడ్జికిన్ లింఫోమా సాధారణంగా నయమయ్యే క్యాన్సర్.

**In short:** A painless gland that lasts more than four weeks, keeps growing or sits above the collarbone may need a biopsy. Get checked soon if it comes with fever, night sweats, weight loss or itching all over. Do not start TB tablets without a biopsy. Hodgkin lymphoma is usually curable.

**డాక్టర్ హరిత చిరమన** · Dr. Haritha Chiramana, MD, DM

C.R. Reddy Cancer Center, C.R. Reddy Superspeciality Hospital, Leela Mahal Road, Nellore · 0861 232 5344 · WhatsApp +91 79896 42272

ఈ కరపత్రం సాధారణ అవగాహన కోసం మాత్రమే; మీ వైద్యుల సలహాకు బదులు కాదు.

For general awareness only; it does not replace your doctor's advice.

drharitha.co.in/handouts/neck-lump-when-to-biopsy-telugu